RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 44 | పేజీలు : 4 | శనివారం 15 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది

- భారత్ ప్రగతిని ప్రశంసించిన పుతిన్
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు
- భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య
- ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు



# నక్సలిజం అంతమైంది..

కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ

- సాయుధ నక్సలిజం దాదాపుగా అంతమైందన్న మోదీ
- మావోయిస్టు భావజాలం ఇంకా కొనసాగుతోందని హెచ్చరిక
- 'దిమాగీ నక్సల్స్'ను గుర్తించి ఒంటరి చేయాలని పిలుపు
- 2014లో నక్సలిజం నిర్మూలనకు నిర్ణయించామని వెల్లడి
- నక్సలిజం చివరి దశలో ఉందని ప్రధాని వ్యాఖ్య

*దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.*



# కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు



- సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది
- 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- అధికారంలోకి రాగానే 2లక్షల రుణామఫీ చేపట్టాం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు.సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు- మిగతా 3లో

## వికాసం నుంచి వైభవం పైపు

# ఏపీ



- స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం
- అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- ప్రతిభ కనపర్చిన పోలీసులకు పతకాలు అందించిన ముఖ్యమంత్రి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం - మిగతా 3లో

## ప్రజల అవసరాలు గుర్తించి

# సంక్షేమ పాలన

అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటీ సిఎం భట్టి



**ఖమ్మం**

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం - మిగతా 3లో

## ప్రపంచానికి నాయకత్వం వహించే

# దిశగా భారత్

కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్

**కాకినాడ**

బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. ల బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు.వికసిత్ భారత్ సంకల్పంలో ఆంధప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని చెప్పారు.





## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది

- భక్తులు పరిస్థితిని గమనించి రావాలి: టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ ఛైర్మన్
- వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు
- సర్వదర్శనానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
- శుక్రవారం ఒక్కరోజే రూ. 4.03 కోట్ల హుండీ ఆదాయం

శనివారం 15 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## గోరంట్ల నుంచి రూపొందించిన...

## ఆంధ్రప్రదేశ్ జెండా ఆవిష్కరణ.

**ఆజాదిక అమృత మహోత్సవం చైర్మన్ సోమశేఖర్ శర్మ చేతుల మీదుగా ఆవిష్కరణ.**



**గోరంట్ల ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆజాదిక అమృత మహోత్సవంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక జెండా ఉండాలన్న లక్ష్యంగా రాష్ట్రంలోనే మొదటిసారిగా రూపొందించిన నూతన జెండాను సోమశేఖర్ శర్మ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు భక్తవత్సలం చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర సంస్కృతి తిరుమల ఆధ్యాత్మికత, ప్రభుత్వ లోగో సాంప్రదాయ ముట్టి పడే లాంటి కలర్లతో ఆంధ్రప్రదేశ్ నూతన జెండాను రూపొందించామని ఈ జెండాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నామని కచ్చితంగా ఈ జెండా ప్రభుత్వం చేత నిర్ధారించబడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

**పుట్టపర్తిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు**

**వివిధ శాఖలో ప్రతిభ చూపిన వారికి ప్రశంస పత్రాలు అందజేసిన మంత్రి.**

**జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ.**

**పాల్గొన్న కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.**




## మదిలో మెదిలిన

# దేశభక్తి!



**పుట్టపర్తి ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.**

పుట్టపర్తి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సవితమ్మ జిల్లా అభివృద్ధి పథాన్ని చదివి వినిపించారు. జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వివిధ రంగాల్లో సాధిస్తున్న ప్రగతి, భవిష్యత్‌లో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు.తదుపరి పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను సందర్శించి, ఆయా శాఖల ప్రగతికి సంబంధించిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులను, సిబ్బందిని ఆమె అభినం దించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత సురాన్ మహావీర్ , జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర్ణ, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

















## ....మహిళల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీశక్తి తోడ్పాటు

## పుట్టపర్తి నుంచి కదిరికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి సవిత

# స్త్రీశక్తి పథకంతో.... మహిళలకు ఆత్మగౌరవం..!!



**కదిరి ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.**

"మహిళలకు ఆర్థిక భారం తగ్గించి, ఆత్మగౌరవంతో స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం కల్పించడమే స్త్రీశక్తి పథకం లక్ష్యం మని ,ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది" అని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు.పుట్టపర్తి నుంచి కదిరికి ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన అనంతరం కదిరిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ,ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా మహిళలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు.మంత్రి సవిత మాట్లాడుతూ "స్త్రీశక్తి పథకం మహిళల జీవితాల్లో ఎంతో మార్పు తీసుకొచ్చింది. గతంలో బస్సు చార్జీల భారం కారణంగా అవసరమైన పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడిన మహిళలు ఇప్పుడు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఉద్యోగాలు, విద్య, వైద్యం, మార్కెట్లు, కుటుంబ అవసరాలతో పాటు దేవాలయాలకు వెళ్లేందుకు కూడా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు" అని తెలిపారు."ఒక మహిళకు నెలకు సుమారు రూ.3 వేల వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతోంది. ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే అవకాశం కలుగుతోంది. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. "దీపం--1, దీపం--2 వంటి పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. తల్లికి వందనం వంటి పథకాల ద్వారా కూడా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అర్హత ఉన్న తల్లులకు తల్లికి వందనం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది" అన్నారు.స్త్రీశక్తి పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోందని మంత్రి తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మంది మహిళలు స్త్రీశక్తి పథకాన్ని వినియోగించుకున్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం సుమారు రూ.3,095 కోట్లను ఈ పథకం కోసం ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఆర్టీసీ చార్జీలు తొమ్మిది సార్లు పెంచిందని గుర్తు చేశారు.మహిళల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే స్త్రీశక్తి పథకం విజయానికి నిదర్శనం. మహిళల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. మహిళల సంక్షేమం, సాధికారత కోసం రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను అమలు చేస్తాం" అని మంత్రి సవిత స్పష్టం చేశారు.అంతకుముందు పుట్టపర్తి నుంచి కదిరికి మంత్రి సవిత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో మహిళలతో ముచ్చటించి, స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు...





సీమ వార్త సాయంకాలం

శనివారం 15 ఆగస్టు 2026

# శనేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు.





**పావగడ: ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** తాలూకాలోని సుప్రసిద్ధ శ్రీ శనిమహాత్మ దేవాలయానికి మొదటి శ్రావణ శనివారం సందర్భంగా వివిధ జిల్లాల నుండి వేలాది భక్తులు శనివారం దర్శనం చేసుకున్నారు. మొదటి శ్రావణ శనివారం రోజు ఉదయం నాలుగు గంటల నుంచే మూల విగ్రహానికి అభిషేకం, పంచామృతం తైలాభిషేక, శనేశ్వర స్వామికి కుంకుమార్చన రుద్రాభిషేక మహామంగళారతి వంటి కైంకర్యలు మరియు విశేష పూజలు నిర్వహించి, భక్తతులకు అగత్యమైన సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎస్ ఎస్ కే సంఘం ఖజాంచి సురేష్ కుమార్ తెలిపారు. భక్తులు వరుసలో నిలబడి దేవుని దర్శనం చేసుకోవడం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, సుమారు 20 వేల మంది భక్తులు శనివారం దేవుని దర్శనం పొందారని, 25 మంది ప్రైవేట్ భద్రతా సిబ్బంది, 200 మంది స్వయంసేవకులను భద్రతా కార్యకలాపానికి నియమించబడినట్లు ఆయన తెలిపారు. శ్రీ శనిమహాత్మ కార్యనిర్వాహక సంఘం డైరెక్టర్ ఎన్ ఆర్ అశ్వత్ మాట్లాడు తూ శ్రావణ మాసద మొదటి రోజు ఎక్కువసం ఖ్యలో భక్తాదులు దేవుని దర్శనానికి వస్తారు అనే ముందాలో చనతోనే ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్ నేతృత్వంలో ఎస్ కె సంఘము మరియు అధికారులను సంప్రదించి చర్చలు జరిపామని, శనైశ్చర దేగులద ప్రాంగణ, గర్భగుడికి బంగారు పూత అమర్చామని వచ్చిన భక్తాది ఇబ్బంది లేకుండా భోజన ఏర్పాట్లు ప్రసాద వినియోగశీ . భద్రత కోసం ఎస్ ఎస్ కే కాలేజీ నుండి 200 మంది విద్యార్థులను స్వయంసేవకులుగా నియమించమని ఆయన తెలిపారు. ఎస్ ఎస్ కే సంఘం నిర్దేశకులైన అనిల్ కుమార్ జి, కృష్ణకుమార్, మను, అంజిత్ వెంకటరమణప్ప, విజయ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మడకశిర ఆగస్టు 15 సీమ వార్త సాయంకాలం .** పట్టణములోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శనివారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మొదట గాంధీ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం జాతీయ జెండాను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయాల్లో లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శివరాములు, కెంచ్చు యాదవ్, కన్వీనర్ నాగరాజు, పుల్లయ్య చౌదరి, ఆర్డీవో నాగ ప్రసన్నలక్ష్మి, తహసిల్దార్లు పూజారి ముకుంద, చంద్రశేఖర్, కళ్యాణ్, ఆర్ఐ సోమశేఖర్ రెడ్డి, వీఆర్వోలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్నేహమే సేవగా స్వాతంత్ర వేడుకల్లో స్నేహితుల సేవ కార్యక్రమం

### 110 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, మిఠాయిల పంపిణీ



**తాడిపత్రి ఆగస్టు 15 - సీమా వార్త సాయంత్రం:** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తాడిపత్రి మండలం చుక్కలూరు గ్రామంలోని హాస్టల్ లో స్నేహితుల బృందం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం హాస్టల్ వార్డెన్ గురు ప్రసాద్ అధ్యక్షతన, జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని 110 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, 2 వాటర్ క్యాన్లు మరియు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని తలారి శంకర్, ఇస్మాయిల్, రామకృష్ణ, లోడుగు సుధీర్, బుడిగి శివ శంకర్, దార ఆదినారాయణ తదితర స్నేహితులు కలిసి నిర్వహించారు. స్నేహితులు మాట్లాడుతూ "స్నేహంతో కలిసి దేశానికి సేవ చేయడమే అసలైన స్వాతంత్ర వేడుక. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేస్తాము" అని అన్నారు. వార్డెన్ గురు ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తూ, విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమం నిర్వహించిన స్నేహితుల బృందాన్ని పలువురు అభినందించారు. వాటర్ బాటిల్స్, మిఠాయిలు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ స్నేహితుల బృందానికి, వార్డెన్ కి ధన్యవాదాలు తెలిపారు.
కార్యక్రమం విజయవంతం చేయడంలో హాస్టల్ సిబ్బంది కృషి చేశారు.

## ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం



**మడకశిర ఆగస్టు 15 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని ఈచలాడ్డి కి చెందిన శివరామకృష్ణ ,పవిత్ర, దంపతుల కుమార్తె, కు ఆలయంలో అక్షరాభ్యాస మహోత్సవం శాస్త్రోక్తంగా వైభవంగా శనివారం నిర్వహించబడింది. చిన్నారికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అని అర్చకులు తెలిపారు.

**భక్తులకు ముఖ్య విజ్ఞప్తి.**
తమ పిల్లలకు కూడా చదువుల తల్లి అయిన నీలకంఠాపురం శ్రీ సరస్వతి అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించాలనుకునే భక్తులు,మరిన్ని వివరాలు మరియు బుకింగ్స్ కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9972085509, 6913111444, తెలియజేయాలి అన్నారు.

## కోర్టు ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం



మడకశిర ఆగస్టు 15 సీమ వార్త సాయంకాలం 80 వ స్వతంత్ర దినోత్సవాన్ని శనివారం ఘనంగా కోర్టు ఆవరణము నందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. 80 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మడకశిర జూనియర్ సివిల్ జడ్జి గారైన గౌరవనీయులు అశోక్ కుమార్ గారు జెండా వందనం చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కే అశ్వత్ నారాయణ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం నందు సీనియర్ న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి , సీఎన్ శ్రీనివాసులు , పి లోకేష్ ,హెచ్ ఎస్ కిష్టప్ప, రాజన్న ఉమేష్ చంద్ర, గోపీనాథ్, భాస్కర్, బాబు నాయక్, దివాకర్ ,వెంకటేష్, హనుమంతరాయుడు, త్రిలోక్, కృష్ణమూర్తి, నటరాజ్, నరసింహమూర్తి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ వేణుగోపాల్




**టి. సుండుపల్లె, ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సుండుపల్లె తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్‌కు ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఉత్తమ అవార్డు లభించింది. సబ్ కలెక్టర్ భావన చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది తహసీల్దార్ వేణుగోపాల్‌కు అభినందనలు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కల తొలగించిన చప్పిడి సోదరులు



**టి. సుండుపల్లి, ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి విద్యార్థినులకు ఇబ్బందిగా మారాయి. ఈ విషయాన్ని టీడీపీ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చప్పిడి సోదరులు జేసీబీ సహాయంతో పాఠశాల ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు. విద్యార్థినుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా మార్చినందుకు పాఠశాల సిబ్బంది చప్పిడి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**టి సుండుపల్లె ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం** మండలంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అల్లూరి సీతారామరాజు తదితర జాతీయ నాయకుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. అనంతరం మార్చి నెలలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 585 మార్కులు సాధించి సుండుపల్లె మండల టాపర్‌గా నిలిచిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థిని షేక్ అత్తర్ రహాఫ్‌ను పాఠశాల కరస్పాండెంట్ రెడ్డిచర్ల నాగేశ్వరరావు అభినందించి రూ.20 వేల ప్రైజ్ మనీ అందజేశారు. ప్రతి సంవత్సరం మండల టాపర్‌గా నిలిచే తమ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రైజ్ మనీ అందజేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ అభినందించారు.

## సుండుపల్లెలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**టి. సుండుపల్లి, ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజమ్మ, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలు నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే మహాత్ముల త్యాగాల ఫలితమేనని అన్నారు. స్వాతంత్ర్యం కోసం వారు ఎన్నో కష్టాలను, త్యాగాలను ఎదుర్కొని దేశానికి స్వేచ్ఛను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నసీమ భాను, నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య, జనసేన నాయకులు రెడ్డి రాణి, రామా శ్రీనివాసులు, టీడీపీ నాయకులు తాతినేని శివకుమార్ నాయుడు, రాము నాయక్, పాపరాజు, జయరాం నాయక్, ఆనంద నాయక్, దామోదర్ నాయుడు, రామచంద్రయ్య, రెడ్డయ్య, కదిరి నరసింహులు, కిషోర్, సుబ్బరామరాజు, రెడ్డప్ప, నాగేష్, ప్రతాపరెడ్డి, ఫాజిల్, ప్రవీణ్ నాయక్‌తో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



**తాడిపత్రి, ఆగస్టు 15 - సీమా వార్త సాయంత్రం:** కృష్ణాపురం 'హ' రోడ్ లోని నారాయణ కాన్సెప్ట్ ఢ టెక్నో స్కూల్లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య అతిథి డాక్టర్. టీ .యస్. మహబూబ్ ఖాన్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా 10వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్కూల్ ఆవరణ మొత్తం జాతీయ భావంతో నిండిపోయింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జేసీ. రవి కుమార్ రెడ్డి, జేసీ. రామనాథ్ రెడ్డి, డాక్టర్. టీ .యస్. మహబూబ్ ఖాన్ మరియు బి . రామ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వారు ప్రసంగిస్తూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తూ, విద్యార్థులు దేశభక్తితో, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

## ఉత్తమ ఎంపీడీఓ గా వెంకటలక్ష్మి ఎంపిక



**సోమందేపల్లి ఆగస్టు 15 సీమ వార్త సాయంకాలం** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో ఆగస్టు 15వ తేదీన ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్నారు. రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత చేతుల మీదుగా ఆమె ఈ ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించారు.సోమందేపల్లి ఎంపీడీఓ గా వెంకటలక్ష్మి చేసిన విశేష సేవలకు ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా చేయడంలో ఆమె చూపిన అంకిత భావానికి, ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి మహిళా సాధికారత మరియు క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలకు వేగంగా అందించడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని ఆమె నాయకత్వంలో సోమందేపల్లి మండలం అనేక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధించడంతో ఆమెకు ఈ గౌరవం లభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఎంపీడీవో వెంకటలక్ష్మికి అవార్డు లభించడం పట్ల తోటి సిబ్బంది ఇతర మండల అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సీమ వార్త సాయంకాలం

శనివారం 15
ఆగస్టు 2026

# దేశభక్తిని చాటేలా...
# అందరి చేతుల్లో ఎగిరిన త్రివర్ణ పతాకం

**పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రాము, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో కమల భాయ్, తాసిల్దార్ మధు నాయక్ , టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, బిజెపి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ వేడుకలు.**

**గోరంట్ల ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని పలు కార్యాలయం వద్ద మరియు టిడిపి, బిజెపి కార్యాల తో పాటు పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

**పోలీస్ స్టేషన్ వద్ద..**

పట్టణంలోని పోలీస్ చేసిన ఆవరణలో ఎస్సై రాము చేతులు మీదుగా ఆగస్టు 15 చూడండి రా దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాము జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టి వేడుకలు నిర్వహించారు.

**ఆజాదిక అమృత మహోత్సవం ఆధ్వర్యంలో...**

అజాధిక అమృత మహోత్సవం మండల కమిటీ చైర్మన్ సుదర్శన్ శర్మ సభ్యులు భక్తవత్సలం, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జిఎం సురేష్, సుబ్బరాయుడు, బలరాం గుప్తా, ఆగిశం నాగరాజు, ఎస్సై రాము తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

**పంచాయతీ కార్యాలయంలో...**

గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ స్పెషలాఫీసర్ కమల భాయ్, ఈవో గురుస్వామి, టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నిమ్మల శ్రీధర్ తదితరుల నేతృతంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు.

**తాసిల్దార్ కార్యాలయంలో..**

పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో తాసిల్దార్ మధు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ ఉదయ్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కృత్తు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**బిజెపి కార్యాలయం వద్ద...**

పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు గోయర్ లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, వెంకటాచలం, హరీష్,శంకరా తదితరు ఆధ్వర్యంలో జెండా పండుగ వేడుకలు నిర్వహించారు



**టిడిపి కార్యాలయం వద్ద...**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో హస్తకలల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, అజంతుల్లా, గిరిధర్ గౌడ్, జయరాం, నాగే నాయక్, మల్లాపల్లి మహమ్మదు, రఘునాథ్ రెడ్డి, నబి రసూల్, నిమ్మల కృష్ణమూర్తి, కురుబ మల్లికార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, సుభహన్, రోహిత్, మాజీ వార్డ్ మెంబర్ వట్టే సుధాకర్, ప్రకాష్, మల్లేష్ శ్రీశైలం శ్రీనివాసులు, శామీర్ భాష, ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణలో... జేఎల్.

## ...అనంత లో శ్రీ కృష్ణ దేవరాయ భవన్‌లో అర్బన్ బ్యాంక్ లో జెండా ఆవిష్కరణ

**అనంతపురం ఆగస్టు 15:. సీమ వార్త సాయంత్రం.** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ కృష్ణ దేవరాయ భవన్ లోనీ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో దేశభక్తి వాతావరణం నడుమ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ జె.ఎల్. మురళీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతికి వందనం చేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ జె.ఎల్. మురళీధర్ మాట్లాడుతూ, భారతదేశానికి స్వేచ్ఛను అందించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అర్బన్ బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత విస్తరించి, పారదర్శకతతో కూడిన బ్యాంకింగ్ సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. సమాజ అభివృద్ధికి బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల విశ్వాసమే తమకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ జాతీయ జెండాకు వందనం చేసి, దేశ సమగ్రత, ఐక్యత మరియు అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.చివరిగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రతి భారతీయుడు దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని శ్రీ జె.ఎల్. మురళీధర్ గారు ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా ముగించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు చింతల భాస్కర్ గారు, జంగం శెట్టి రామాంజినేయులు, డైరెక్టర్లు బావి గడ్డ రమణయ్య , కృష్ణ కుమార్,మాగిశెట్టి చంద్రశేఖర్, గోల్డ్ భాష, వెంకటాద్రి ,రోళ్ళ భాస్కర్, సుబ్రమణ్యం, అనీల్ నాయుడు, సీఈఓ నవీన్ కుమార్, మెనేజర్లు మేఘన, ఖాజా, సతీష్, రాధ, హేమా మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్రం

**ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**ఓబులదేవరచెరువు (ఆగస్టు15)సీమవార్త సాయంత్రం:** జాతిపిత మహాత్మా గాంధీ,సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్ లాంటి ఎందరో మహా నీయుల త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్రం లభించిందని మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రమైన ఓడి చెరువుతోపాటు అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఓడి చెరువులోని రెవెన్యూ, మండల పరిషత్, సొసైటీ, గ్రామపంచాయతీ కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్ ప్రభుత్వాసుపత్రి,పశు వైద్యశాల,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఇనగలూరు టోల్ ప్లాజాలలో ఆగస్టు 15న పురస్కరించుకుని స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా భారతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ.... ఈరోజు ప్రజలు స్వాతంత్రంగా,స్వేచ్ఛగా ఉన్నారంటే స్వాతంత్ర పోరాటం లో ఎందరో మహనీయుల ప్రాణత్యాగాలు,అలు పెరగని పోరాట ఫలితమే అన్నారు. అంతేగాక ప్రపంచంలో భారతదేశానికి ప్రత్యేక గౌరవం ఉందన్నారు.ఆ గౌరవాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అనంతరం ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పురవీధుల్లో జాతీయ జెండా లతో ఊరేగింపు చేశారు.పలు పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివప్రసాద్ రెడ్డి,రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ భాను ప్రకాష్, పశువైద్యశాలలో డాక్టర్ ప్రవీణ్ కుమార్,సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, ఇనగలూరు టోల్ ప్లాజాలో మేనేజర్ ప్రకాష్ లు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాలలో వశిష్ట పాఠశాల చైర్మన్ పిట్ట శివశంకర్ రెడ్డి,శ్రీ విజ్ఞాన్ పాఠశాలలో చైర్మన్ మస్తాన్,విజ్ఞాన్ పాఠశాలలో చైర్మన్ ఫక్రుద్దీన్,రెయిన్బో పాఠశాలలో చైర్మన్ జయసింహారెడ్డి,జ్ఞాన సాయి పాఠశాలలో చైర్మన్ జెండాలను ఎగురవేశారు.గ్రామ సచివాలయ కార్యదర్శి మస్తాన్ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శెట్టి వారి జై చంద్ర తోపాటు ఆయా కార్యక్రమాలలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధులు మనకు స్ఫూర్తి.



**పావగడ: ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం** స్వాతంత్ర్య అనేక మంది స్వాతంత్ర సమరయోధుల బలిదానం ప్రతిఫలమని శ్రీ వెంకటేశ్వర పాఠశాల ఖజాంచి పరందామ రెడ్డి తెలిపారు. పట్టణంలో శ్రీ వేంకటేశ్వర పాఠశాలలో 80నే స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ధ్వజా రోహణశీ చేసి ఆయన మాట్లాడారు. 200 సంవత్సరాల కాలశీ దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించి. భారతీయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని. భారత దేశ సంపదను బ్రిటన్‌కు తరలించి రైతులపై భారీ పన్నులు వేసి, భారతీయ పరిశ్రమలను నాశనం చేశారని విద్యార్థులకు తెలిపారు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ స్వతంత్ర సమరయోధుల దుస్తులు ధరించి ప్రముఖ ఆకర్షణంగా నిలిచారు.ఈ సందర్భంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## పంద్రాగస్టు నాడు... కోరేవాండ్ల పల్లెల్లో ప్రభాతభేరి.





**గోరంట్ల ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** కోరేవాండ్లపల్లి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రభాతభేరి నిర్వహించడం జరిగింది. తరువాత పతాకావిష్కరణ మరియు వివిధ కార్యక్రమాలు, ప్రసంగాలు మరియు విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కు . క్రిష్ణ వేణి బీరువా ను విరాళం గా ఇవ్వడమైనది.విద్యార్థులకు శ్రీ రామాంజప్ప పూలచెట్ల పల్లి వారు ప్రైజస్ ఇవ్వడమైనది. అనంతరం సత్య సాయిబాబా 5 కే రన్ ఒ రైడ్ లో పాల్గొన్న విద్యార్థులకు పులేరు హరి మెడల్స్ అందజేశారు ఈ కార్యక్రమం లోగ్రామ పెద్దలు శ్రీ బాబూ రెడ్డి, అశ్వర్థ రెడ్డి , శ్రీ రామచంద్రప్ప, సత్యమయ్య ,రవిమరియు హెచ్ఎం సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు మాధవీలత, క్రిష్ణ వేణి, భాస్కర్, శ్రీ దేవి రత్నమ్మ, త్రివిక్రమ్ రావ్, ఫరీదాబేగమ్, సాయి సుధామణి తదితరులు పాల్గొన్నారు.

## ఆ రెండు కుటుంబాలను సందర్శించిన...
## గోరంట్ల జడ్పిటిసి.

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శంకర ఫ్యామిలీ ని రాజారెడ్డిని పరామర్శించిన జడ్పీటీసీ పాలే జయరాం నాయక్**





**గోరంట్ల ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం జీనవాండ్లపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, పులేరు మాజీ ఉపసర్పంచ్ బోయ శ్రీనివాసులు సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బోయ శంకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ విషయం తెలుసుకున్న గోరంట్ల మండల జడ్పీటీసీ పాలే జయరాం నాయక్ శంకర్ కుటుంబ సభ్యులను వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. అలాగే గోరంట్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ రాజారెడ్డి ఇదే సంఘటనలో గాయపడిన నేపథ్యంలో పట్టణంలోని ఆయన నివాసంలో రాజారెడ్డిని పాలే జయరాం నాయక్ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పాటు ఎంపీటీసీ నాగేనాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఆవుకు శ్రీమంతం.

**ఆగస్టు 15 నాడు గోరంట్లలో వినూత్న సంఘటన.**



**గోరంట్ల ఆగస్టు 15 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల లో గల బూడిద దిన్నె లో శంకర్ నాయక్ మరియు లక్ష్మి బాయ్ దంపతుల చేతుల మీదుగా వారి సొంత ఆవు కు సీమంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంప్రదాయపద్ధంగా అవును ముస్తాబు చేసి పెద్ద ఎత్తున మహిళలు పోగై అవును అలంకరించి వేడుకలు నిర్వహించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881